బ్రిడ్జి నిర్మించేదెన్నడో?

- తుమ్మలపల్లి – దొనబండల మధ్య ఉన్న పగిడేరుపై వంతెన లేక ఇక్కట్లు
- ఏటిలో నీరు నిండితే ఇరుగ్రామాలకు రాకపోకలు బంద్
- ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రయాణికులు
- చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


తుమ్మలపల్లి - దొనబండల మధ్య ఉన్న పగిడేరు (ఫైల్)

కొణిజర్ల: నిత్యం వందల మంది రైతులు పొలాలకు వెళుతుంటారు. రెండు మండలాలను కలిపే రహదారి అది. అటువంటి దారిలో ఓ ఏరు వారి ప్రయాణాలకు అడ్డంకిగా మారింది. దీంతో ఆ రహదారి అభివృద్ధికి నోచుకోకుండా పోయింది.

నీరు నిండితే ప్రయాణం కష్టమే..

తుమ్మలపల్లి – దొనబండ రెండు గ్రామాల మధ్య ఉన్న పగిడేరు వార్షాకాలంలో నీరు నిండిందంటే ఇక అంతే సంగతులు.. అటు నుంచి ఇటు.. ఇటు నుంచి అటు వెళ్లాలంటే కష్టమే. ఈ దారి దాదాపు 60 ఏళ్ల నుంచి డొంక దారిగా ఉంది. గత కొన్నేళ్ల క్రితం రైతులంతా కలిసి తమ పొలాల నుంచి కొంత స్థలాన్ని ఇచ్చి డొంకను వెడల్పు చేయించారు. అయితే ఈ దారిలో పగిడేరు కారణంగా ప్రయాణం సాగించే రైతులు, ప్రైయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇక అంతే సంగతులు. ఎప్పుడూ నడుము లోతు నీళ్లు ఉండి ద్విచక్రవాహనాలు, పోయే పరిస్థితి లేకుండా ఉంది. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు వంటి వాహనాలు మాత్రమే ఈ ఏటిలో నుంచి పోవడానికి ఆస్కారం ఉంది. వర్షాకాలంలో ఈ ఏరు ఎప్పుడు వస్తుందో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

పట్టించుకున్న పాపాన పోలేదు..

ఈ ఏటిపై బ్రిడినిర్మాణం చేపడితే ప్రయాణించడానికి వీలుగా ఉంటుందని ఇరు గ్రామాల ప్రజలు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా.. ఏ ఒక్కరైన పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ మార్గం ఖమ్మం అర్బన్, రఘునాధపాలెం మండలాల్లోని ప్రజలకు జిల్లా కేంద్రానికి వెళ్లడానికి దగ్గరగా ఉంటుంది. కనీసం లో లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టినా వరద లేని సమయంలో పొలాలకు, ఇతర గ్రామాలకు పోవడానికి అనువుగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా మ సమస్యలను పట్టించుకోని పగిడేరుపై బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి..



ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే రెండు గ్రమాల మధ్య ఉన్న పగిడేరు మీదుగా ప్రయాణించాలి. ఈ రహదారిలోని వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపడితే మాతో పాటుగా రైతులకు సౌకర్యంగా ఉంటుంది.

– యర్రా కృష్ణయ్య, తుమ్మలపల్లి

ప్రతిపాదనలు పంపాం..

వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే టెండర్ ప్రక్రియ ప్రారంభించి వెంటనే పనులు మొదలు పెడతాం.

– రమేష్, ఏఈ పీఆర్

ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేస్తాం


బస్సుల ఫిట్‌నెస్‌ను పరిశీలిస్తున్న ఎంవీఐ శంకర్‌నాయక్

వైరా: ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పితే వాహనాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వైరా ఏంవీఐ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం వైరాలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో తిప్పుతున్న బస్సులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సులలో భద్రత పాటించాలని, పరిమితికి మించి విద్యార్థులను బస్సుల్లో తీసుకెళ్లొద్దన్నారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉండేలా చూడాలని, డ్రైవర్లు సరైన ధృవపత్రాలు బస్సులో ఉంచుకోవాలని పాఠశాల విద్యార్థుల భద్రతే ప్రమాణంగా పాఠశాల యాజమాన్యాలు పని చేయాలని సూచించారు. డ్రైవర్లు మద్యం సేవించి బస్సులు నడపవద్దని హెచ్చరించారు.

మైనార్టీ రుణ లబ్ధిదారుల ఎంపిక


అధికారుల సమక్షంలో డ్రా తీస్తున్న దరఖాస్తుదారుడు

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలో ముస్లిం మైనారిటీ రుణ లబ్ధిదారులను సోమవారం మధిర మున్సిపల్ కార్యాలయంలో డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. 2022–23 సంవత్సరానికి సంబంధించిన ముస్లిం మైనారిటీ స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎంఏ మైబుది ఆధ్వర్యంలో జరిగింది. డ్రా పద్ధతిలో ఆరుగురు అభ్యర్థులను ఎంపిక చేశారు. మొత్తం 65 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా వారిలో మహిళా కేటగిరి–1 నుంచి ఒకరికి లక్ష రూపాయలు, జనరల్ కేటగిరి–2 నుంచి రూ.2 లక్షలకు ఒకరిని, ఈ విధంగా ఆరుగురు అభ్యర్థులను డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను జిల్లా లెవెల్ కమిటీకి పంపడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి మరో 360 ఇంజనీరింగ్ సీట్లు

సత్తుపల్లిరూరల్: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఇంజనీరింగ్ సీట్లు మండలంలోని గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో కూడా అందుబాటులోకి వచ్చినట్లు కళాశాల డైరెక్టర్ చెన్నుపాటి విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్అండ్ ఇంజనీరింగ్(సీఎస్ఈ)లో 120 సీట్లు, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సీ అండ్ డేటా సైన్స్‌లో 60 సీట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స అండ్ మెషిన్ లెర్నింగ్)లో 60 సీట్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్(ఈసీఈ)లో 60 సీట్లు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్(ఈఈఈ)లో 30 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో 30 సీట్లు చొప్పున మొత్తం 360 సీట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంసెట్–2023 కౌన్సిలింగ్ ద్వారా, మేనేజ్‌మెంట్ ద్వారా సీట్లు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

కొణిజర్ల: కొణిజర్ల మండలం తనికెళ్లలోని లక్ష్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఈ నెల 20 వరకు పెంచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఉమాదేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎస్‌సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్, డైటా సైన్స్,) లైఫ్ సైన్స్ (బీజెడ్‌సీ ఎంబీజెడ్‌సీ, బీజెడ్ సీఎస్), బీకాం (సీఏ), బీకాం (జనరల్), బీఏ (సీబీసీఎస్) కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

పశువులకు టీకాలు

ముదిగొండ: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పమ్మిలో పశువైద్య సిబ్బంది పశువులకు జబ్బవాపు, గొంతువాపు టీకాలు సోమవారం వేశారు. 294పశువులకు జబ్బవాపు, గొంతువాపు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండమీది సవార్త, ఎంపీటీసీ సభ్యుడు కోయ రమేష్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

మధిర: దెందుకూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం డిప్యూటీ పారా మెడికల్ అధికారి కొండూరు వినోద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి లెప్రసీ మచ్చలు ఉన్న అనుమానితులకు తగిన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొద్దుబారిన మచ్చలు ఉంటే వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన మధిర పీపీ యూనిట్, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పలు ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు. మండల నోడల్ పర్సన్ కొండయ్య, పద్మావతి, గోవింద్, సుబ్బలక్ష్మి, కౌసల్య పాల్గొన్నారు.

బీటీ రోడ్లపై ఫుల్‌వీల్స్ తిరిగితే చర్యలు

కల్లూరు: బీటీ రోడ్లపై ట్రాక్టర్ ఫుల్‌వీల్స్ నడిపి రోడ్లకు నష్టం చేకూరితే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై పి.రఘు హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ట్రాక్టర్ యజమానులు బీటీ రహదారులపై ఫుల్‌వీల్స్ నడపకూడదని పేర్కొన్నారు. దీని వల్ల కోట్లాది వ్యయంతో వేసిన రోడ్లు త్వరగా పాడైపోతున్నాయన్నారు.

మధ్యాహ్న భోజన వర్కర్ల సమ్మె ప్రారంభం


వైరా: ఎంఈఓకు సమ్మె నోటీస్ అందజేస్తున్న ఎండీఎం కార్మికులు


సత్తుపల్లిరూరల్: ఎంఈఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు


ఎర్రుపాలెం: దీక్షను ప్రారంభిస్తున్న నాయకులు

వైరా: మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె అనివార్యమని సీఐటీయూ వైరా పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు అన్నారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ కె.వెంకటేశ్వరరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 16 నెలలుగా వేతనాలు విడుదల చేయకపోగా.. వండిన సరుకుల బిల్లులు కూడా ఇవ్వకపోవడంతో వారు అప్పుల పాలవుతున్నారన్నారు. కార్యక్రమంలో వర్కర్లు ప్రమీల, త్రివేణి, మాధవి, ధనలక్ష్మి, రూప, కల్పన, మంగమ్మ, పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన వర్కర్లు తమ సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాధవి, మంగమ్మ, కుమారి పాల్గొన్నారు.

కారేపల్లి: కారేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముందు మిడ్డేమీల్స్ వర్కర్లు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మిడ్‌డేమీల్స్ వర్కర్ల సంఘం నాయకురాలు ఇటుకాల నర్సమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో మేదరి మంగతాయి, లక్ష్మి, దైద మంగ, విక్టోరియా, కొప్పుల సంధ్య, తురక నాగమణి, చెవుల ప్రమీల, రాణి పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. సత్తుపల్లి ఎంఈఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈఓ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో యోబు, మహాదేవ లక్ష్మీ, సీత, శ్రీలక్ష్మి, జరీనా, రాహీమున్నీసా, సావిత్రి, జయమ్మ, నాగలక్ష్మి, కె.కమల, నాయకులు పాల్గొన్నారు.

పెనుబల్లి: సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ రమాదేవికి, ఎంఈఓ వెంకటేశ్వరరావుకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌కే.కాసీంబీ, రాధా, లక్ష్మీ, ధనలక్ష్మి, ఉమా కుమారి, ధనమ్మ, కృష్ణవేణి, దుర్గ, నాగేశ్వరరావు, నీలమ్మ, గడ్డం రాణి, చాగ అన్నపూర్ణ, అలివేలు పాల్గొన్నారు.

కల్లూరురూరల్: మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఏజెన్సీ కార్మికులకు బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని కొరుతూ పాఠశాలలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, నాయకురాలు సత్యవతి,, అప్సర్‌బీ, అలివేలు, జ్యోతి, అప్పమ్మలు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండల విద్యావనరుల కేంద్రం ఎదుట నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక దీక్షా శిబిరాన్ని సోమవారం సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కరించేంత వరకు సీపీఎం, సీఐటీయూలు అండగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సంజీవరావు, బసవయ్య, వెంకట్రామయ్య, జోగయ్య, కోటేశ్వరరావు, సరోజిని, దేవకర్ణ, విజయ, మంగమ్మ, రాణి, లలిత, రమణమ్మ, పాప, వీరలంక, తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: సమస్యల పరిష్కారం కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం చేపట్టిన సమ్మెను సీఐటీయూ జిల్లా నాయకులు ఎర్రా శ్రీకాంత్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, రమణ, లక్ష్మీనారాయణ, హిమాం, మండల కార్యదర్శి రాణి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి


తల్లాడ: తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

కొణిజర్ల/తల్లాడ/కల్లూరు: రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధార్న నిర్వహించారు. కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ దొడ్డారపు సైదులుకు వినతిపత్రం అందించారు. అదే విధంగా తల్లాడ మండలంలోని తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ గంటా శ్రీలతకు వినతిపత్రం అందించారు. కల్లూరు మండలంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వితనతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడారు. ఏక కాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. పాలక ప్రభుత్వాలు రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ, రైతుసంఘం నాయకులు మాధవరెడ్డి, తాతా భాస్కర్‌రావు, సామినేని హనుమంతరావు, తన్నీరు కృష్ణార్జునరావు, పుల్లయ్య, సత్యనారాయణరెడ్డి, మోహన్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, వెంకటనరసయ్య, వెంకటయ్య, ఆనందరావు, కోటారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అర్జున్‌రావు, కృష్ణయ్య, రాములు, కుటుంబరావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కృష్ణార్జునరావు, సామినేని వీరభద్రం, రావి వెంకట సత్యం, ముంత మాధవరావు, వల్లె బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

వినతుల వెల్లువ..

పందుల స్వైర విహారంపై ఎంపీడీఓకు వినతి..

కారేపల్లి: మండల కేంద్రం కారేపల్లిలో పందులు స్వైర విహారం చేస్తూ.. వీధులన్ని అపరిశుభ్రం చేస్తున్నాయని గ్రామస్తులు ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ టి.శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో పందులను పెంచుతూ.. ఇష్టానుసారంగా గ్రామంలో వదిలేస్తున్నారని, దీంతో పందులు అంగన్వాడీ కేంద్రం, పాఠశాల ఆవరణలో కలియ తిరుగుతూ అపరిశుభ్రం చేయటంతో.. చిన్నారులు వ్యాధులబారిన పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు దేవప్రకాశ్, నాగరాజు, వెంకటేశ్వర్లు, యుగేందర్, నాగేశ్వరరావు, నరసయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాలనీ వాసుల సమస్యలపై..

తల్లాడ: తల్లాడ ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాఫంథా తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడ ఎంపీడీఓ రవీంద్రరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా విద్యుత్, తాగునీరు, రహదారుల సౌకర్యం మెరుగు పర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాఫంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె.లాల్‌మియా, తల్లాడ మండల కార్యదర్శి కొండి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జ్యోతి, రాము, నాగలక్ష్మి, రాణి, పద్మ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

కల్లూరు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్‌లు సోమవారం పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించి, వెంకన్న దినదశకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరితో పాటుగా పలుగ్రామాల్లోని మృతుల కుటుంబాలను, అనారోగ్య బాధితులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లక్కినేని రఘు, వెంకట్రావు, గొల్లమండల ప్రసాద్, వల్లభనేని శ్రీను, కిషోర్, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, కిరణ్, వెంకటేశ్వర్లు, తోట జనార్దన్, నరేంద్ర, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మంగయ్య కుటుంబానికి ఎమ్మెల్యే..

తల్లాడ: మండలంలోని బాలపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పడాల మంగయ్య కుటుంభ సభ్యులను సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. మంగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైరా ఎఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బాలపేట సర్పంచ్ నరసింహారావు, జవీఆర్, రామిరెడ్డి, గుండ్ల వెంకటి, రేగళ్ల సత్యం, సంగసాని శ్రీను, పడాల శ్రీనివాసరావు, గోవిందరావు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ వంసత్ కుమార్


సీఐ వసంత కుమార్

మధిర: మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా జాటోత్ వసంత్ కుమార్ సోమవారం సీఐ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మురళి బదిలీపై వెళ్లడంతో ఆ స్థానంలో వసంత్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన సీఐ వసంత్ కుమార్‌ను పోలీస్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

బదిలీ సీఐ మురళికి సన్మానం..

మండలంలోని స్థానిక రెడ్డి గార్డెన్ కల్యాణ మండపంలో బదిలీపై వెళ్తున్న సీఐ ఒడ్డేపల్లి మురళికి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళిని పోలీస్ అధికారులు సన్మానించి, ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో వైరా సీఐ సురేష్, మధిర సర్కిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని కలిసిన జెడ్పీ చైర్మన్


వినతిపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

మధిర: మధిర నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఆమెను కలిసి పలు సమస్యలను వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

పూర్వ విదార్థుల చేయూత

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు 1984–85 బ్యాక్‌కు చెందిన పూర్వ విద్యార్థులు నగదు వితరణ చేశారు. సోమవారం పాఠశాలలో హెచ్ఎం షేక్.షాబిరా బేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు మారుతి ఉదయశ్రీ, రేలచర్ల శ్రీలక్ష్మి లకు రూ.15 వేలు నగదును పూర్వ విద్యార్థులు అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గురిజాల శ్రీనివాసరావు, జగన్నాధం, యాగయ్య, నంద్రు ప్రకాశ్, భిక్షం, ఉపాధ్యాయులు రత్నమ్మ, ఎ.శ్రీనివాస్, భూషణ్ రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరుతండాలో బోరువెల్ ప్రారంభం

కారేపల్లి: మండలంలోని కొత్తూరుతండా గ్రామంలో మండల పరిషత్ నిధులతో బోరువెల్‌ను ఎంపీపీ మాలోత్ శకుంతల సోమవారం ప్రారంభించారు. గ్రామంలో నీటి సమస్యలు తలెత్తకుండా.. బోరువెల్‌ను మంజూరు చేయటం జరిగిందని, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ సూచనమేరకు మంజూరు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉమాశంకర్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, సంతగుడి చైర్మన్ ఐలయ్య, మండల కోఆప్షన్ మెంబర్ హనీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, సర్పంచ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు నాయకుల సంఘీభావం

తమ న్యాయమైన సమస్యలను తీర్చాలని.. డిమాండ్ చేస్తు గత ఐదు రోజులుగా చేస్తున్న జీపీ కార్మికుల సమ్మెకు వామపక్ష పార్టీలు సంఘీభావం తెలిపాయి. అనంతరం పలు సెంటర్లలో వామపక్ష నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ.. వారికి సరైన వేతనం ఇవ్వడం లేదన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కల్లూరు: సమ్మె శిబిరం వద్ద సంఘీభావం తెలుపుతున్న మానవతారాయ్

12న బంద్‌కు సహకరించాలి



మధిర: మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

మధిర/సత్తుపల్లిటౌన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం మధిర పట్టణంలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్యాలయంలో విద్యార్థి సంఘాల నాయకుడు మడుపల్లి లక్ష్మణ్, ఆకుల కిరణ్, కనకపుడి వీరేందర్, సత్తుపల్లిలోని స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో సోమవారం జరిగిన సమావేశంలో పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి ఎం.నవీన్ లు పాల్గొని మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు కావస్తున్న ఇంతవరకు విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, యూనిఫాం అందించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు రమ్య, నవీన్, అనిల్, సాయి, తులసీ, వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కలెక్టర్‌కు ఫిర్యాదు

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతి సమీపంలో చెరువు శిఖాన్ని ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వెంచర్ వేస్తున్నారని దాని ఎన్ఓసీ రద్దు చేసి చెరువులోకి నీరు యథావిధిగా పోయేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన వి.మురళీ మోహన్, భరత్ లక్ష్మణ్, పుల్లయ్య, వెంకయ్య మరికొంత మంది రైతులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 356, 357లో వెంచర్ వేసిన నిర్వాహకులకు రెవెన్యూ జల వనరుల శాఖాధికారులు వత్తాసు పలుకుతున్నారన్నారు. దామర్ల కుంట చెరువు శిఖంలో వేస్తున్న వెంచర్ వల్ల పక్క పొలాలు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. చెరువులోకి నీరు చేరకుండా కల్వర్టు పూడ్చివేసి మట్టి పోశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

వీఓపై చర్యలు తీసుకోవాలి..

ముదిగొండ: మండలంలోని అయ్యగారిపల్లి ఎస్సీ కాలనీ కరుణామయుడు వీఓలో అవకతవకలు జరుగుతున్నాయని విచారణ చేపట్టాలని సభ్యులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఏపీఎం, సీసీ, వీఓ అధ్యక్షురాలుపై చర్యలు తీసుకురావాలని వారు కోరారు. అవకతవకలపై ఏపీఎం, సీసీల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని వారు వివరించారు. సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు.

నూతన కమిటీకి అభినందనలు


కమిటీని సన్మానిస్తున్న వ్యాపారులు

మధిర: నూతనంగా ఏర్పడిన మధిర వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ కమిటీని సోమవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోల్డ్ స్టోరేజీల యాజమాన్యం, మిర్చి వ్యాపారులు కలిసి అభినందించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కటికల వెంకట సత్యనారాయణరెడ్డిని శాలువాలతో సన్మానించారు. అనంతరం మిర్చి వ్యాపార నిర్వహణపై కోల్డ్ స్టోరేజీల యాజమాన్యం, మిర్చి వ్యాపారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జి.సత్యనారాయణ, సూపర్‌వైజర్ దినేష్ కుమార్, అసిస్టెంట్ సూపర్‌వైజర్ జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కల్లూరు: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి అన్నారు. సోమవారం పట్టణంలోని చిరువ్యాపారులను వారు కలుసుకొని కాంగ్రెస్ మెనిఫెస్టో వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ, నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, నరసింహారావు, శివకుమార్ నాయక్, ఎంపీటీసీ గోపిరెడ్డి, శ్రీమన్నారాయణ, బాజీ, రాము, షముల్లా పాల్గొన్నారు.

15 నుంచి రిలే నిరాహార దీక్షలు

సత్తుపల్లి: సింగరేణి బాంబు పేలుళ్ల వల్ల దెబ్బతిన్న స్థానిక ఎన్టీఆర్‌నగర్‌లోని ఇళ్లలు కూలిపోయే దశలో ఉన్నందున పరిహారం ఇప్పించాలని కోరుతూ ఈ నెల 15 నుంచి రిలే నిరాహారదీక్షలు చేపడతామని కాలనీకి చెందిన బానోత్ నందునాయక్, ఎల్.లక్ష్మణ్‌రావులు తహసీల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ దీక్షలకు అనుమతించాలని కోరారు.

అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నం

కారేపల్లి: అప్పుల బాధతో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మండలంలోని సూర్యతండా గ్రామానికి చెందిన మాలోతు సందీప్ ఆటో నడుపుతూనే వ్యవసాయ కూలీ పనులకు వెళ్తున్నాడు. ఇటీవల ఆయనకు అప్పులు పెరగడంతో తీర్చే మార్గం లేక సోమవారం చేను వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. స్థానికులు గుర్తించి ఆయనకు కారేపల్లి ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

భారత్ గ్యాస్ సిలిండర్లు పట్టివేత

సత్తుపల్లిటౌన్: అక్రమంగా తరలిస్తున్న భారత్ గ్యాస్ సిలిండర్లను సోమవారం సత్తుపల్లి పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలోని ఓ బిర్యాని సెంటర్‌కు అక్రమంగా సిలిండర్లను తరలిస్తున్నారని స్థానికుల అందించిన సమాచారంతో వారిని పట్టుకొని సిలిండర్లను స్టేషన్‌కు తరలించారు. ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో అక్రమంగా భారత్‌గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై మంగళవారం సివిల్ సప్లయ్ అధికారులు విచారణ నిర్వహించనున్నట్లు తెలిసింది.